ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.06.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీనేనని, రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపి కిషన్ రెడ్డి చెప్పారు.

2. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల ఫలితం ఈ మధ్యాహ్నానికి వెలువడుతుందని భావిస్తున్నారు.

3. రాష్ట్రంలోని రహదారుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

4. అంతర్జాతీయ వ్యవసాయ, ఆహార మార్కెట్ లో భారత్ ముందుకు వెళ్తోందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.

-----------

**KISHAN REDDY:**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీనేనని, తమ పార్టీ ఓట్ల శాతం 14 నుంచి 38 శాతానికి పైగా పెరిగిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపి కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోతోందని ప్రజలు నరేంద్రమోదీ నాయకత్వాన్ని ఆమోదించి రాష్ట్రంలో 8 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బిజెపిని గెలిపించారని ఆయన ఈరోజు ఢిల్లీలో విలేకరుల సమావేశంలో చెప్పారు. రాష్ట్రంలోని ఫలితాలు సంతృప్తినిచ్చాయని, భవిష్యత్ రాజకీయాలకు ఇవి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.

DESK

-------------

**కోమటిరెడ్డి**

రాష్ట్రంలోని రహదారుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులకు సూచించారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసినందున రహదారుల భద్రతపై దృష్టి పెట్టాలని నిన్న సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆదేశించారు. సచివాలయ ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు వెంటనే టెండర్ల కోరాలని ఆదేశించారు. నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో భవన సముదాయాల నిర్మాణానికి బ్యాంకులు 5 వేల కోట్ల రూపాయలు రుణాలు సమకూరుస్తాయని పనులను వేగవంతం చేయాలని మంత్రి అన్నారు.

(డెస్క్)

-------------

కాళేశ్వరం

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలను విచిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిటి రేపు, ఎల్లుండి మేడిగడ్డ, కడెం, అన్నారం, సుందిళ్ల సందర్శిస్తుంది. ప్రాజెక్టుల మరమ్మతు పనులను ఈ నెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని జస్టిస్ ఘోష్ ఇంతకు ముందే ప్రభుత్వాన్ని కోరారు.

ఆయనతో పాటు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టులు సందర్శిస్తారు.

-------------

**యాదాద్రి**

యాదాద్రి థర్మల్ నల్లగొండ జిల్లా దామచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లు వచ్చే సెప్టెంబర్ విద్యుదుత్పత్తిని ప్రారంభిస్తాయని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) ప్రకటించింది. యాదాద్రి 16 వందల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమౌతుందని ఆ సంస్థ నిన్న తన త్రైమాసిక నివేదికలో పేర్కొంది. (డెస్క్)

-------------

**బీజేపీ ఎంపీలు**

రేపు ఢిల్లీలో జరిగే ఎన్డీఏ లోక్ సభ సభ్యుల సమావేశానికి హాజరయ్యేందుకు రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు బయలుదేరుతున్నారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీలో ఉన్నారు. నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఎన్డీయే మిత్రపక్షాల సమావేశం జరిగింది. రేపు ఆయన పార్టీ ఎంపీలతో, ఆ తరువాత మిత్రపక్షాల నేతలతో సమావేశమవుతారు. (డెస్క్)

-------------

**చేపప్రసాదం**

హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఎల్లుండి చేపప్రసాదం పంపిణీ చేయనున్నట్లు బత్తిన సోదరులు తెలిపారు. మృగశిర కార్తెను పురస్కరించుకుని ఏటా మాదిరిగానే ఈసారి కూడా చేప ప్రసాదం పంపిణీకి రహదారులు, భవనాలు శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మందు వల్ల ఉబ్బస వ్యాధి తగ్గుతుందన్న నమ్మకంతో రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారు. (డెస్క్)

-------------

**వెంకయ్య నాయుడు**

అంతర్జాతీయ వ్యవసాయ, ఆహార మార్కెట్ లో భారత్ ముందుకు వెళ్తోందని, గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఆహార ధాన్యం ఉత్పత్తి పదిశాతం పెరగడమే అందుకు రుజువని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మూడేళ్లుగా దేశీయంగా ఆహార ధాన్యాల దిగుబడి 289 మిలియన్ టన్నుల నుంచి 330 మిలియన్ టన్నులకు చేరిందని ఆయన తెలిపారు. దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వ్యవసాయ రంగం ఎంతో చేయూతనిస్తోందని, అందుకు డాక్టర్ స్వామినాథన్ చేసిన కృషి చిరస్మరణీయమని వెంకయ్యనాయుడు అన్నారు. నిన్న హైదరాబాద్ లో ఆయన డాక్టర్ స్వామినాథన్ స్మారకోపన్యాసం చేశారు. దేశం ఆహార, పోషకహార భద్రత సాధించే దిశగా సాగుతోందని చెప్పారు. (డెస్క్)

-------------

**LOK ADALAT:**

రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లుండి లోక్ అదాలత్ నిర్వహిస్తారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, తదితర కేసులను ఉచితంగా పరిష్కరించుకోవచ్చని లీగల్ సెల్ అథారిటి ఒక ప్రకటనలో తెలిపింది. (PN)

-------------

**లోక్ అదాలత్ – జనగామ జిల్లా**

జనగామలోని జిల్లా కోర్టులో ఎల్లుండి లోక్ అదాలత్ నిర్వహిస్తామని జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ తెలిపారు. రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్, సివిల్, బ్యాంకు, మోటార్ వాహనాల ప్రమాదాల కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని ఆయన కక్షిదారులకు సూచించారు. (పీటీసీ – జనగామ)

-------------

**CIVILS KAMAREDDY**

కామారెడ్డిలో ఈనెల 9వ తేదిన నిర్వహించే గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చెప్పారు. జిల్లాలో 12 పరీక్షా కేంద్రాలు ఏర్పాటయ్యాయని, ఆ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ నిబంధనలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లాలో 4 వేల 792 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి వుందని తెలిపారు.

**CIVILS WGL**

జిల్లాలో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ కోసం 17 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 9 వేల 168 మంది ఈ పరీక్షలకు హజరవుతారు. (PTCS/KMR/WGL)

-------------

**బడిబాట**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నేటి నుంచి బడి బాట కార్యక్రమం చేపడుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు లక్ష్యంగా అ నెల 19 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. మొదట నిర్ణయించిన ప్రకారం ఈ నెల 3న ప్రారంభం కావలసిన ఈ కార్యక్రమం ఈరోజు వాయిదా పడింది. (డెస్క్)

-------------

**బడిబాట – ఖమ్మం**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేలక్ష్యంతో ఖమ్మం జిల్లాలో ఈ రోజు నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు, గ్రామ మహిళా సమాఖ్యల సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా బడిఈడు పిల్లలందరినీ బడిలో చేరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక రూపొందించామని డీఈఓ సోమశేఖర శర్మ చెప్పారు. (పీటీసీ – ఖమ్మం)

-------------

**బడిబాట - జనగామ**

జనగామలో బడిబాట కార్యక్రమంలో ఈరోజు మొదలైంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఈనెల 19వ తేది వరకు కొనసాగుతంది. ఈ సందర్భంగా సమావేశాలు నిర్వహిస్తూ, తమ పిల్లలను పాఠశాలలో చేర్పిస్తామని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు, అంగన్వాడి టీచర్లు పాల్గొంటున్నారని జిల్లా విద్యా శాఖ అధికారి కే. రాము స్పష్టం చేశారు.

(పిటిసి, జనగామ)

-------------

**యాసంగి ధాన్యం**

రాష్ట్రంలో యాసంగి సీజన్ కు సంబంధించి ఇప్పటి వరకు 48 లక్షల టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారవర్గాలు తెలిపాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 4.27 లక్షల టన్నుల సేకరణ జరిగింది. మిగతా ధాన్యం సేకరణ ప్రక్రియ రెండు, మూడు రోజుల్లో పూర్తవుతుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. (డెస్క్)

-------------

**MLC**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. కడపడి సమాచారం అందే సమయానికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆధిక్యతలో కొనసాగుతున్నారు. దీనిపై మా నల్గొండ ప్రతినిధి రామకృష్ణ అందిస్తున్న వివరాలు.... (పిటిసి, నల్గొండ)

.....బైట్.......

-------------